క్లుప్తంగా

వైభవంగా చండీయాగం



కొడంగల్ రూరల్: నగరేశ్వరాలయంలో చండీయాగం నిర్వహిస్తున్న పండితులు

కొడంగల్ రూరల్: పట్టణంలోని శ్రీనగరేశ్వరాలయంలో మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో వైభవంగా చండీయాగం నిర్వహిస్తున్నారు. గణేశ, రుద్ర సహిత చండీ వాహకపూర్వక ఐంద్రశాంతి పూజలు చేపట్టారు. ప్రజలంతా సుఖ శాంతులతో జీవించాలనే ఉద్దేశంతో పట్టణంలోని జనార్దన్, కుసుమలత ఈ పూజలు చేట్టారన్నారు. కామారెడ్డికి చెందిన బ్రాహ్మణోత్తములు గరికపాటి ఆంజనేయశర్మ, సంపత్‌శర్మ, భీమ్‌సేనశర్మలతోపాటు బ్రాహ్మణోత్తములు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందిస్తూ ఆశీర్వచనాలు అందజేశారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

కొడంగల్ రూరల్: పట్టణశివారులోని సిద్దనొంపు ఆంజనేయస్వామివారికి శనివారం హిందూ వాహిని ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి అష్టోత్తర శతనామావళి, విశేష అలంకరణ, అనంతరం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు



లబ్ధిదారులకు ఇళ్ల ప్రొసీడింగ్స్ అందిస్తున్న భీంరెడ్డి, తదితరులు

కుల్కచర్ల: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల గ్రామానికి చెందిన పలువురికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనందం, ఇందిరమ్మ కమిటీ గ్రామ పర్యవేక్షకులు క్రిష్టారెడ్డి, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మొత్కూరు వెంకటేశ్, ఐలగారి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోహిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



రోహిత్‌రెడ్డితో కేక్ కట్ చేయిస్తున్న పార్టీ నాయకులు, అభిమానులు

తాండూరు: తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పైలెట్ నివాసానికి వచ్చి రోహిత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. బ్యాండ్ బాజాలతో పైలెట్ నివాసం అభిమానులతో సందడిగా నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు హాజరై శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు.

బంట్వారం: తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం కోట్‌పల్లి మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సుందరి అనిల్ నగరంలోని ఆయన నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఆర్‌సీ గౌడ్

తాండూరు రూరల్: మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన వాగ్మోడ్ సుమన్ ఆత్మహత్యా చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాఘవపూర్ చంద్రశేఖర్(ఆర్‌సీ) గౌడ్ పట్టణంలోని జిల్లా ఆస్పత్రికి చేరుకొని మృతుని కుటుంబానికి రూ.5వేలు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గని కార్మిక సంఘం అధ్యక్షుడు పండరి, మాజీ ఉప సర్పంచు కాశీనాథ్, నాయకులు రఘుగౌడ్, చిరంజీవి, రాజరాం తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి: వికారాబాద్ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



బంట్వారం: కోట్‌పల్లి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



కొడంగల్ రూరల్: ఈద్గాలో ముస్లింల ప్రార్థనలు

భక్తిశ్రద్ధలతో బక్రీద్



దోమ: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

తాండూరు, పరిగి, వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గంలోని ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మసీదుల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలి ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి, టి. రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



తాండూరు టౌన్: తాండూరులో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



దుద్యాల్: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



కుల్కచర్ల: చౌడాపూర్‌లో ఈద్గా వద్ద ముస్లింల ప్రార్థనలు



పూడూరు: కెరవెళ్లిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత



పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఎస్‌ఐ

ధారూరు: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను శనివారం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధారూరు మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన సిద్దుల యాదయ్య, అవుసుపల్లి గ్రామానికి చెందిన వంశరాజ్ వెంకటేశ్, తరిగోపుల గ్రామానికి చెందిన బెన్నూరి అంజిలయ్య ఫోన్లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని గుర్తించి రికవరి చేసుకొని శనివారం బాధితులకు అప్పగించినట్లు ఎస్‌ఐ అనిత తెలిపారు.

ఘనంగా ప్లేస్‌మెంట్ డే

మొయినాబాద్‌రూరల్: ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకున్నప్పుడే వారి తల్లిదండ్రులకు సంతోషం కలిగిస్తాయని విద్యావేత్త, ప్రపంచ ఆర్థికవేత్త డాక్టర్ వికాస్‌సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని ఎన్కెపల్లి రెవెన్యూ పరిధిలో జేబీఐఈటీ ఇంజనీరింగ్ విద్యా సంస్థలో ప్లేస్‌మెంట్ డే 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆ విద్యా సంస్థల కార్యదర్శి జే.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంబరాల్లో ముఖ్యఅతిథిగా డాక్టర్ వికాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిభావంతో ప్రశాంతత



శివలింగ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తదితరులు

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కుల్కచర్ల: ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత కలుగుతుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండలం కామునిపల్లి గ్రామంలో నిర్వహించిన శివలింగ ప్రతిష్ఠాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, నాయకులు బాలక్రిష్టారెడ్డి, నర్సింహారెడ్డి, రఘునాథ్ రెడ్డి, మోర వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయికి పూజలు చేస్తున్న మహిళలు

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు



సబ్‌స్టేషన్



బాలంపేటలో 8ఎంవీఏ పీటీఆర్‌ను ఏర్పాటు చేయిస్తున్న అధికారులు

- సబ్‌స్టేషన్లకు లైన్ల అనుసంధానం
- ముందస్తు మరమ్మతులతో సత్ఫలితాలు

దౌల్తాబాద్: వర్షాకాలం వచ్చిందంటే చాలు..గాలి దుమారం..చెట్ల కొమ్మలు తాకి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. ముఖ్యంగా పిడుగుపాట్లు, చెట్లకొమ్మలు విరిగి పడడంతో విద్యుత్ సరఫరాలో సమస్యలు వస్తున్నాయి. పరికరాలు పేలిపోవడం వంటి తరచూ జరుగుతున్నాయి. రోజుల తరబడి కొన్ని గ్రామాల్లో ప్రజలు అంధకారంలో ఉంటున్నారు. దీంతో అటు అధికారులతో పాటు ప్రజలు కంటిమీద కునుకు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారు. కానీ విద్యుత్ శాఖాధికారుల ముందస్తు ప్రణాళికలతో ప్రస్తుతం నిమిషాల వ్యవధిలోనే అంతరాయాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు. కొత్తలైన్ల ఏర్పాటు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, నూతన లింక్‌లైన్ల నిర్మాణం వంటి ముందస్తు ప్రణాళికలతో సమస్యలను నివారించి అధికారులు సత్ఫలితాలు సాధిస్తున్నారు. .

అంతరాయంపై ఆరా..

ఎప్పుడైనా 33కేవీ లైన్లలో సమస్యలు తలెత్తుతాయో దాదాపు ఒక మండల పరిధిలోని సగభాగం వరకు అంతరాయం ఏర్పడుతుంది. అంతేకాకుండా సబ్‌స్టేషన్లలోని పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు లేదా ఇతర పరికరాల్లో ఇబ్బందులు రావడంతో సమస్యలు ఏర్పాడుతున్నాయి. ఫలితంగా సబ్‌స్టేషన్‌కు అనుసంధానంగా ఉన్న 11కేవీ లైన్ల పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఆయా గ్రామాలు అంధకారంలో మగ్గాల్సి వస్తుంది. వీటన్నింటికి చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ అంతరాయాలపై సర్వే నిర్వహించి సేకరించిన డాటా ఆధారంగా తీసుకున్న చర్యల ఫలితంగా అంతరాయం తగ్గిందని అధికారులు పేర్కొంటున్నారు.

చర్యలు తీసుకుంటా

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటికే మండలంలోని చాలా గ్రామాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించాము. సబ్‌స్టేషన్లలో కూడా సమస్యలు లేకుండా మరమ్మతులు నిర్వహిస్తున్నాం. వర్షాకాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం.

– మహిపాల్, ఏఈ, దౌల్తాబాద్

ఉద్యమకారుడి కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడి కుటుంబానికి షాద్‌నగర్ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకులు అండగా నిలిచారు. శనివారం పట్టణానికి చెందిన ఉద్యమకారుడు సందనవెల్లి మల్లేశ్ భార్య సువర్ణ ఆరోగ్యం క్షీణించిన విషయాన్ని తెలుసుకున్న సంక్షేమ సంఘం నాయకులు రూ.31 వేల నగదు అందించారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, రవీందర్, సుధాకర్, రవికుమార్‌గౌడ్, అశోక్‌రెడ్డి, శేఖర్, మల్లేశ్, ఉమప్రసాద్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

దళిత ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

కొడంగల్ రూరల్: దళిత పెళ్లి కుమారుడి బారత్‌ను అడ్డుకున్న అగ్రకుల నాయకులపై చర్యలు తీసుకోవాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మే 18వ తేదీన బెల్కటూర్ గ్రామానికి చెందిన వినయ్‌కుమార్ పెళ్లి చేసుకొని సాయంత్రం సమయంలో ఆలయం నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో అడ్డుకున్నవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాండూర్‌లో సోమవారం ధర్నాతో పాటు పలు నిరసన కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె.శ్రీనివాస్, బుస్స చంద్రయ్య, కొత్తురు చంద్రయ్య, యు.రమేష్‌బాబు, శ్రీనివాస్, నర్సిములు, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై కుప్పల తిప్పలు

నందిగామ: మండల కేంద్రమైన నందిగామ నుంచి బైపాస్ రహదారికి వెళ్లే రోడ్డులో కంకర కుప్పలు వేసి సుమారు 15 రోజులైనా వాటిని సరిచేసే నాథుడే కరువయ్యారు. దీంతో ఆ మార్గంలో వెళ్లాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో నందిగామ నుంచి బైపాస్ వరకు బీటీ రోడ్డు మంజూరు కాగా కొంత వరకు సీసీ రోడ్డు వేశారు. మిగతా రోడ్డును బీటీ వేసేందుకు కాంట్రాక్టరు కంకర పోసి వదిలేయడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కాంట్రాక్టరు స్పందించి కంకర కుప్పలను సరిచేయాలని వాహనదారులు కోరుతున్నారు.



కళాశాల విద్యపై విస్తృత ప్రచారం

- విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన
- ప్రభుత్వ కళాశాలలో చేరాలని

ఇంటింటికి వెళ్లి మాట్లాడుతున్న అధ్యాపకులు



రేగడిమైలారంలో ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట: ప్రభుత్వం మండలానికి నూతనంగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారు. ప్రిన్సిపల్ విజయకుమార్ ఆధ్వర్యంలో వారం రోజులుగా మండల పరిధిలోని గిరిజన తండాలు, గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని నూతన జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఒకేషనల్ ఎంపీహెచ్‌డబ్ల్యూ ఎంఎల్‌టీ గ్రూపులు ఉన్నాయని, ప్రవేశం పొందాలని అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికీ ఆయా గ్రూపుల్లో 10మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దినేశ్‌కుమార్, నాగరాజు, హరికృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల వద్దే అడ్మిషన్లు

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటి వద్దే అడ్మిషన్లు చేస్తున్నారు. రెండో రోజు మండలంలో ముమ్మరంగా సాగింది. ఏర్పుమళ్ల, వడిచర్ల, భోజన్నగడ్డతండా, ఎన్కేపల్లి, లింగన్‌పల్లి, రేగడిమైలారం, చౌదర్‌పల్లి ఉన్నత పాఠశాల తదితర పాఠశాలల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో చేరి సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు వెంకట్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, జ్యోతిపరమేశ్వరి, ఉపాధ్యాయులు మహేశ్‌కుమార్, అనిల్‌కుమార్, బాకారం చంద్రశేఖర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సంక్షేమ పాలన



మాట్లాడుతున్న సదానందరెడ్డి

రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సదానందారెడ్డి

అనంతగిరి: బీజేపీతోనే సంక్షేమ పాలన సాధ్యమని రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సదానందారెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు శివరాజ్‌గౌడ్ అధ్యక్షతన శనివారం వికారాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. 11 ఏళ్ల నరేంద్రమోదీ పాలనను కీర్తిస్తున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బీజేపీ పాటుపడుతుందన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో సైతం బీజేపీ సర్కార్ వస్తే డబుల్ ఇంజన్ సర్కార్‌తో వేగంగా ప్రగతి పథంలో దూసుకుపోవచ్చన్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, బేగరి గోపాల్, ఉపాధ్యక్షులుగా నరేశ్, ప్రవీణ్, సూర్యప్రకాశ్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా మల్లేశ్, రాఘవేందర్‌రెడ్డి, లక్ష్మి, యాదగిరి, కోశాధికారిగా పరమేశ్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వడ్లనందు, అమరేందర్‌రెడ్డి, బస్వలింగం, గోపాల్‌రెడ్డి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బడి బయట ఉండొద్దు



దోమ: దాదాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అమర్నాథ్ తదితరులు

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు, ఎంఈఓలు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. బడిబాట సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధన చేపడుతున్నారని, మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, భోజన వసతుల గురించి వివరిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. శనివారం సెలవు ఐనప్పటికీ బడిబాట కొనసాగుతుంది.

- విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా ప్రచారం
- తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

తాండూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన చేస్తున్నారని కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్‌కుమార్ పేర్కొన్నారు. కొత్లాపూర్ గ్రామంలో నిర్వహించిన బడిబాటలో మాట్లాడారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని, బడి బయట ఉండొద్దని మండల విద్యాధికారి విజయ రామారావు పేర్కొన్నారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

సర్కారు బడుల్లోనే చేర్పించాలి

దౌల్తాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని కాబట్టి తల్లిదండ్రులు సర్కారు బడికే పంపాలని ఎంఈఓ వెంకట్‌స్వామి పేర్కొన్నారు. మండలంలోని గోకఫసల్‌వాద్, దౌల్తాబాద్ గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. సీఆర్‌పీలు నారాయణ, అమరేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

దోమ: పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయుడు అమర్నాథ్ పేర్కొన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులపై తల్లితండ్రులకు అవగాహన కల్పించారు.

పిల్లలందరినీ బడికి పంపించాలి

కుల్కచర్ల: పిల్లలందరినీ బడికి పంపించాలని మార్కెట్ కమిటీ డైరక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, ఘనపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ పేర్కొన్నారు. ఘనపూర్‌లో బడిబాట ర్యాలీ నిర్వహించారు.



దౌల్తాబాద్: విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంఈఓ వెంకటస్వామి



కుల్కచర్ల: ఘనపూర్ ప్రచారంలో శంకర్, భరత్‌కుమార్ రెడ్డి